# విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 3, ఫిబ్రవరి 2025




## స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్నది కీలక పాత్ర

### -పేరూరులో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**విశాలాంధ్ర-రామగిరి:** నాడు దేశాన్ని పాలిస్తున్న బ్రిటీష్ వారి ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరులో తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజినప్ప హాజరయ్యారు. ముందుగా గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు వడ్డెర కులస్థులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి తరం స్వాతంత్ర సమరయోధుడుగా పేరుగాంచిన వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షుడిగా పని చేస్తూ, రైతులపై బ్రిటిష్ వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. బ్రిటీష్ వారితో జరిపిన పోరాటంలో 39ఏళ్ల వయసులోనే వీర మరణం పొందారన్నారు. ఇంతటి గొప్ప నాయకత్వ పోరాట పటిమ ఉన్న వడ్డే ఓబన్నను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇలాంటి స్వాతంత్ర సమరయోధుని విగ్రహాన్ని పేరూరులో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వడ్డెర్లకు మొదటి నుంచి రాజకీయ ప్రాధాన్యం కల్పించింది టీడీపీనేనన్నారు. వడ్డే ఓబన్న జయంతిని కూడా అధికారికంగా నిర్వహించింది ఈ ప్రభుత్వమేనన్నారు.

## జగన్‌ను విమర్శించే స్థాయి మంత్రి సవితకు లేదు..

### మాజీ మంత్రి శంకర్ నారాయణ

**విశాలాంధ్ర-పెనుకొండ :** ఉమ్మడి అనంతపురం జిల్లా లో హంద్రీనివా ద్వారా కృష్ణా జలాలు అన్ని చెరువులు నింపిన ఘనత గత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ మంత్రి శంకర్ నారాయణ తెలిపారు. ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మంత్రి సవితమ్మ నియోజక వర్గంలో ఉన్న సమస్యలపైన దృష్టి పెట్టకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడం పనిగా పెట్టుకోవడం తగదన్నారు. సవితకు ఆ స్థాయి లేదని అన్నారు. గత ఆగస్టు నుండి శ్రీశైలం నుండి పంపింగ్ ద్వారా జీడిపల్లి రిజర్వాయర్‌కు నీరు చేరుతున్న నువ్వు ప్రాతినిధ్యం వహిస్తున్న పెనుకొండ నియోజకవర్గంలో ఫిబ్రవరి మొదలైన ఒక్క చెరువుకు నీరు అందలేదంటే మంత్రి సవిత అవగాహన రాహిత్యానికి అర్థం పడుతుంది అన్నారు. ఇప్పటి కే కదిరి, పుట్టపర్తి, రాప్తాడు, నియోజకవర్గల్లో నీరు అందించటా నికి అక్కడి పాలకులు కృషి చేస్తున్న మంత్రిగా ఉండి పెనుకొండ నియోజకవర్గానికి చుక్క నీరు ఇప్పటివరకు రాలేదంటే ఇక్కడి రైతాంగం పై నీకున్న ప్రేమ ఇదేనా చంద్రబాబు దృష్టిలో పడటానికో లేక లోకేష్ దృష్టిలో పడటానికో రోజు జగన్ ని తిడుతూ నీ జిమ్మిక్కు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు మీకిచ్చిన అవకాశాన్ని ప్రజల అవసరాలు తీర్చడానికి ఉపయోగించండి అంటూ మంత్రి సవితపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఆయనతో పాటు సోమందేపల్లి ఎంపీపీ వెంకటరత్నం, గోరంట్ల ఎంపీపీ, మూర్తి, పెనుకొండ ఎంపీపీ గీతా రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూఖన్, పాటూరి శంకర్ రెడ్డి, బుల్లెట్ బాబు, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, సమరసింహా రెడ్డి, ఇతర సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16న నిరుద్యోగులకు జాబ్ మేళా

### – ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** ఉద్యోగ యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కోసం భారీ మెగా మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 16న పుట్టపర్తి టిడిపి పార్టీ కార్యాలయంలో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో వివిధ కంపెనీల ప్రతినిధులు 50 వరకు పాల్గొంటారన్నారు. ఈ 50 కంపెనీలలో సుమారు 2000 ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. 10, ఇంటర్, ఏదైనా డిగ్రీ కల వారందరూ అరుపులైనన్నారు. ప్రముఖ కంపెనీ ప్రతినిధులు పాల్గొంటున్న ఈ జాబ్ మేళా 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుకు విద్య మీ సర్టిఫికెట్, ఆధార్, తదితర ధ్రువీకరణ పత్రాలు జతపరచాలన్నారు. మరిన్ని వివరాలకు 9676739851 లేదా 9347860852 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు అన్నారు.

## సామాన్య ప్రజలకు ప్రాయోజనకరం లేని బడ్జెట్

### సిపిఐ మండల కార్యదర్శి చెల్లా శ్రీనివాసులు



**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో సామాన్యులకు ప్రయోజనం చేకూరలేదని సిపిఐ మండల కార్యదర్శి చెల్లా శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేశారు, ముదిగుబ్బలో ఆయన మాట్లాడుతూ పేదలకు, రైతులకు బడ్జెట్ ఉపయోగపడలేదన్నారు కేవలం ధనికులకు, ఆర్థికంగా అభివృద్ధి చెందిన కార్పొరేట్ వ్యక్తులకు ఉపయోగ పడేలా ఉందన్నారు,ముఖ్యంగా రైతులకు ప్రయోజనం చేకూర లేదని రైతులను, పేదలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ప్రవేశపెట్టాల్సి ఉందన్నారు.

## వైసిపి నాయకుని పరామర్శించిన మాజీ మంత్రి మాలగుండ్ల

**విశాలాంధ్ర-గోరంట్ల :** మండలంలోని మల్లాపల్లి గ్రామానికి చెందిన మాజీ డిలర్ వైసిపి నాయకుడు మల్లి కార్జున ఆరోగ్యరీత్యా చికిత్స చేయించుకుని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు ఆదివారం మల్లాపల్లి పంచాయతీ వైసీపీ నాయకులతో కలసి మాజీమంత్రి మాల గుండ్ల శంకరనారాయణ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్ ఖాన్, పెను కొండ ఎంపీపీ గీత రామ్మోహన్‌రెడ్డి, గోరంట్ల ఎంపీపీ ప్రమీల మూర్తి, బుల్లెట్ బాబు, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు విలువ చేసే స్థలంపై భూ వ్యాపారుల కన్ను

### రహస్యంగా పావులు కదుపుతున్న స్థిరాస్తి వ్యాపారులు

**విశాలాంధ్ర-పెనుకొండ :** పట్టణంలోని ఎన్టీఆర్, వైయస్సార్, కాలనీల వద్ద బెంగళూరు లేవట్ అనుకొని ఉన్న 10 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిపై కన్నేసిన పలువురు స్థిరాస్తి వ్యాపారులు అధికార పార్టీ నాయకులు అండ దండలతో రహస్యంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం పట్టణంలోని సర్వే నంబర్ 260-1లో 2. 73 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది కొన్నేళ్ల కిందట బెంగళూరు లేఔట్ కు అనుకొని ఉన్న ఈ విలువైన భూమి సెంటు 5 లక్షల పైబడి పలుకుతుంది అప్పట్లో ఆక్రమణలకు తెరలేపారు, దీంతో అప్పటి అధికారులు ఆక్రమణకు గురికాకుండా చుట్టూ కంచవేసి బోర్డు నాటించారు, ప్రస్తుతం విలువైన భూమికి సంబంధించి స్థిరాస్తి వ్యాపారులు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై ప్రభుత్వ లేఔట్ పేరుతో అక్రమంగా పట్టాలు పొంది భూమి కాజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఈ భూమికి సంబంధించి ఇటీవల జిల్లా అధికారుల దృష్టికి ఫిర్యాదులు వెళ్లాయి, ప్రభుత్వ భూమిపై కన్నేసిన కబ్జా కోరలు స్థిరాస్తి వ్యాపారులు విలువైన భూమిని కాజేసేందుకు అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం ఇప్పటికైనా అధికారులు పాలకుల స్పందించి విలువైన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇలాంటి ఆక్రమణలు చేయడం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ఉందని చర్చించు కుంటున్నారు, కొందరు కావాలని ఇలాంటి వాటికి తెరలేపు తున్నారని నాయకుల వాదన. వీటపై అధికారులు దృష్టి పెట్టాలని అలాగే నాయకులకు కూడా ఇలాంటి ప్రభుత్వ భూములపై కన్నేసి వ్యాపారాలు చేసుకోవడం మంచిది కాదని హితవు పలుకుతున్నారు.

**ఆక్రమణలు కాకుండా అడ్డుకుంటాం... సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు**

ఈ స్థలం విషయంలో ఇప్పటివరకు పలుమార్లు అధికారు లకు పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరామని, పేదలకు ఇంటి స్థలం లేక చాలా ఇబ్బం దులు పడుతూ ఉంటే దళారులు ఇలాంటి వ్యవహారాలు చేయడం మంచి పద్ధతి కాదని సీపీఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు అన్నారు. అధికారులు వెంటనే స్పందించి పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు అలాగే గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేని సంప్రదించగా కుల సంఘాలు కమ్యూనిటీ భవనాల కోసం కేటాయించామని చెప్పారని కానీ ఇలాంటి వార్తలు తెలిసిన తర్వాత వెంటనే అధికారులు స్పందించి ఆ ఖాళీ స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తే పట్టణం అభివృద్ధి చెందు తుందని సూచనలు చేస్తున్నామని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ తరఫున తెలిపారు.

## సీపీఐ సభ్యత్వాలు స్వీకరిద్దాం .. పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

**విశాలాంధ్ర-కదిరి :** సీపీఐ సభ్యత్వాలు స్వీకరిద్దామని పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి కదిరప్ప తెలిపారు. ఆదివారం సిపిఐ, ఏబి బర్ధన్ కాలనీలలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలపై పైన కాలనీ వాసులతో చర్చించారు. 2025 పార్టీ సభ్యత్వాన్ని సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాలు స్వీకరించి బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. కాలనీలలో ప్రధానంగా సిసి రోడ్లు,విద్యుత్ త్రాగునీరు ప్రధాన సమస్యలుగా ఉన్నాయని, ఉపాధి హామీ కార్మికులకు జాబ్ కార్డులు లేనివారికి జాబ్ కార్డులు నమోదు చేయించి ఉపాధి హామీ కల్పన కోసం ఎంపీడీఓ పోలప్ప దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కాలనీ వాసులకు భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమణ, జిల్లా కౌన్సిల్ కొం దయ్య, కదిరి మండలం సీపీఐ నాయకులు ఆంజనేయులు, నరసింహులు రంగప్ప పాల్గొన్నారు.

## పేదలకు మాటలు- పెద్దలకు మూటలులా కేంద్ర బడ్జెట్

### పెనుకొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నరసింహులు

**విశాలాంధ్ర-గోరంట్ల:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని పెనుకొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నరసింహులు ఆరోయించారు,దేశ ప్రధాన సమస్యలైనా నిరుద్యోగం అధిక ధరలు రైతులకు గిట్టుబాటు ధర, రైతుల రుణమాఫీ, ఉపాధి హామీ పథకం తదితర ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్ లో ఎలాంటి పరిష్కారము చూపలేదన్నారు, మన రూపాయి విలువ తీవ్రంగా పతనమవుతున్నదన్నారు, కేవలం బిజెపి, ఎన్డీఏ అనుకూల కార్పోరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చడానికి వాటి షేర్ మార్కెట్ విలువ పెంచడానికి, స్థిరీకరించడానికి ఈ బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు, కేవలం అంబానీ,ఆదాని మరియు బీహార్ రాష్ట్ర ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు, ఇక మన రాష్ట్రానికి సంబంధించి విభజన పెండింగ్ ప్రాజెక్టులు అయిన ప్రత్యేక హోదా, పోలవరానికి అత్యధిక నిధులు, విశాఖ ఉక్కుకు సొంత గనులు, కడప స్టీల్ ప్లాంట్ కర్మాగార నిర్మాణం, దిగరాజపట్నం ఓడరేవు తదితరాంశాలకు ఈ బడ్జెట్‌లో ఎక్కడ నిధులు కేటాయించలేదన్నారు, మన రాష్ట్ర ఎంపీల దయాదాక్షిణాలపై ఆధారపడి నడుస్తున్న కేంద్ర ప్రభుత్వంలో మనకు మన రాష్ట్రానికి జరిగిన అవమానం చాలా సిగ్గుచేటన్నారు,

## కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్దాం

### జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్

**విశాలాంధ్ర-కదిరి:** చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్దామని జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలో ఏపీ ఎన్జీవో హెూం లో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కాయల చలపతి అధ్యక్షతన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. జనసేన ఇంచార్జీ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ జన సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వెళ్ళాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అంతా కలిసికట్టుగా పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు, మునిసిపల్ ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శివశంకర్, లక్ష్మణ, అంజిబాబు, ప్రతాఫ్, కిన్నెర, మహేష్, రాజేంద్ర ప్రసాద్, రెడ్డెమ్మ, పాల్గొన్నారు.

## పేద ప్రజలందరికీ కంటి వెలుగు

**విశాలాంధ్ర-ధర్మవరం:** పేద ప్రజలందరికీ కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యమని యూవర్స్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్, క్యాంపు చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు, క్యాంపు చైర్మన్లు మాట్లాడుతూ ఈ కంటి వైద్య శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ -శ్రీ సత్య సాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి-బెంగళూరు (బెంగళూరు వెస్ట్ లయన్స్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి) సంయుక్తంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 30 సంవత్సరాల నుండి ధర్మవరం పరిసర ప్రాంతాల ప్రజలకు, వేల మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించి, కంటి చూపులు ప్రసాదించడం జరిగిందని తెలిపారు. బెంగళూరు ఆసుపత్రి వైద్యులచే కంటి శుక్లములు ఉన్నవారిని పరీక్షించి ఉచితంగా ఐఓఎల్ ఆపరేషన్లు కూడా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారిని బెంగళూ రుకు ప్రత్యేక బస్సు నందు తీసుకొని వెళ్లి ఉచితముగా కంట్లో లెన్స్ అమర్చి ఆపరేషన్లు చేసి తిరిగి ప్రత్యేక బస్సులో ధర్మవరంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నామాల శ్రీనివా సులు, పెనుజురి నాగరాజు, నాగార్జున చాంద్‌బాషా, సత్రశాల మల్లికార్జున, గర్రె రమేష్ బాబు, ఓవి. ప్రసాద్, సికిందర్, సుంకుసుకుమార్, సి కె. రామాంజనేయులు పాల్గొన్నారు.

## 3 నుంచి గుర్రప్ప స్వామి గ్రామోత్సవం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని కోటలో గల శ్రీ గుర్రప్ప స్వామి గుడి పునః ప్రారంభోత్సవ వేడుకలు ఈనెల 1వ తేదీ నుండి మూడవ తేదీ వరకు అంగరంగ వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారని అధ్యక్షులు చంద్ర, దాతలు, భక్తాదులు తెలిపారు. మొదటి రోజు గంగపూజ, కలశస్థాపన, నవగ్రహ, నాగ పూజలు, అంకురార్పణం ప్రధాన అర్చకులు నరసింహులు, శిష్య బృందం అరుణ్ శర్మ, నవీన్ శర్మ, రాధాకృష్ణ శర్మ, పని శర్మ, రఘు శర్మలు వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చంద్ర మాట్లాడుతూ గుర్రపుస్వామి గుడి పునః ప్రారం భోత్సవం (శివుడు) దాతల సహకారంతో చేపట్టామని తెలిపారు. సోమవారంతో ఈ కార్యక్రమాలు పూర్తవుతాయన్నారు విగ్రహ ప్రతిష్టకు సంబంధించిన విగ్రహాలకు పాలాభిషేకం, జలాభిషేకం అర్చకులు నిర్వహించారు. తదుపరి అన్నదానం చేశారు. సాయంత్రం గుర్రప్ప స్వామివారిని పురవీధులలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ సభ్యులు సుధాకర్, గంగాధర్, ప్రభాకర్, శశిధర్, సోమశేఖర్, రమేష్, రాము, రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఘనంగా కాకతీయ విద్యానికేతన్ వార్షికోత్సవం

**విశాలాంధ్ర-ధర్మవరం :** పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 15వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా యాజమాన్యం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు, టూ టౌన్ సీఐ రెడ్డప్ప, ఎంఈఓలు రాజేశ్వరి గోపాల్ నాయక్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సేట్టిపి జయ చంద్రారెడ్డి హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో టౌన్ ఫస్ట్ వచ్చిన నిత్యశ్రీని వారు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించుకొని టెక్నాలజీతో ఎదగాలని తెలిపారు. వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠ శాల వ్యవస్థాపకులు సెట్టిపి రామిరెడ్డి, చిన్న కిష్టమ్మ, కరెస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్స్ సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

## ఘనంగా 20వ ఉపాధి హామీ పథకం ప్రారంభోత్సవం

**విశాలాంధ్ర-ధర్మవరం :** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం విభాగం సిబ్బంది ఆధ్వర్యంలో 20వ ఉపాధి హామీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఏపీఓ అనిల్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పథకాన్ని ఫిబ్రవరి 2వ తేదీ 2006వ సంవత్సరం నార్పల మండలం బండ్లపల్లి గ్రామం నందు మన్మోహన్ సింగ్ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి గ్రామీణ కూలీల స్థితిగతులను మార్చుట కోసం కేంద్ర ప్రభుత్వం 20వ ఉపాధి హామీ చట్టం ద్వారా ఈ పథకాన్ని రూపొందించిందన్నారు. ఆనాటి కూలీ రేటు 80 రూపాయల నుండి నేడు 300 రూపాయల వరకు చేరిందని, పథకం అమలులో కూడా సాంకేతికను వినియోగించడం ద్వారా సత్ఫలితాలను సాధించడమే కాకుండా పారదర్శకతను కూడా పాటించడం, పనుల కల్పనలో కూడా సహజ వనరుల అభివృద్ధితో పాటు పేద రైతులకు పండ్లతోటల పెంపకం, భూ అభివృద్ధి పనులు, పాడి పెంపకం కోసం గోకులం నిర్మాణములో పశు గడ్డి క్షేత్రాలు ,మల్బరీ షేడ్స్ ,మల్బరీ పెంపకం వంటి పనులు కూడా సమర్థవంతంగా చేపట్టడం జరుగుతోందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో కూడా అగ్రస్థానంలో ఉపాధి హామీ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఏలు చంద్రకళ, భారతి, ఎఫ్ఏలు జయకృష్ణ, సదాశివ, రామ్మోహన్, చంద్రశేఖర్, విశ్వనాథ్, అశోక్ కుమార్, చంద్రశేఖర్, పురుషోత్తం, శ్రీనివాసులు, చౌదరి, సిహోలు లక్ష్మి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి..

**విశాలాంధ్ర- బత్తలపల్లి :** మండలంలోని కోడేకండ్ల గ్రామానికి చెందిన నాగోతి కిష్టప్ప(64) రైలు కిందపడి మృతి చెందాడు. ఉదయం నుంచి ఇంటి దగ్గర కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు అయితే చిన్నేకుంటపల్లి సమీపంలో రైలు పట్టాలపై వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికుల సమాచారం మేరకు ధర్మవరం రైల్వే పోలీసులు పరిశీలించారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## కేంద్ర బడ్జెట్‌లో మైనారిటీలకు మొండిచేయి

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** కేంద్రం ప్రకటించిన బడ్జెట్లో మైనారిటీలకు మొండిచేయి చూపించిందని ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బడ్జెట్లో మైనారిటీలకు కేవలం రూ.3350 కోట్లు మాత్రమే ప్రకటించించిందని, ఇది గత బడ్జెట్‌తో పోలిస్తే కేవలం రూ.168 కోట్లు మాత్రమే పెరిగిందన్నారు. పూర్తి బడ్జెట్లో మైనారిటీలకు కేటాయించింది కేవలం 0.066 శాతం మాత్రమే అన్నారు. మైనారిటీల విద్యాభివృద్ధి కోసం కేటాయించిన నిధులు కూడా నిరాశాజనకంగా ఉన్నాయని, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్పుల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మదర్సాలు మరియు మైనారిటీల విద్యా పథకాల కేటాయింపులో కోత విధించడం బాధాకరమన్నారు

## దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

**విశాలాంధ్ర-గుడిబండ:** మండలంలోని చిగతుర్పి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామస్తులు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భోజరాజు, పత్రికా విలేకరులు తిమ్మప్ప,శ్రీధర్, స్థానిక నాయకులు నాగరాజు, లక్ష్మీనారాయణ, ప్రకాష్, లింగయ్య, మంజునాథ్, పాల్గొన్నారు.

## వివాహ వేడుకలు హాజరైన మాజీ ఎమ్మెల్సీ

**విశాలాంధ్ర-అమరాపురం:** మండల పరిధిలోని గౌడన్న కుంట గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఉగ్ర నరసింహ అన్న నాగరాజు కుమార్తె వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా మడకశిర రథసారథి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు ఉండుముల తిప్పే స్వామి హాజరయ్యారు.

## ఏడేళ్ల బాలుడిని సురక్షితంగా కాపాడిన ధర్మవరం పోలీసులు

**విశాలాంధ్ర-ధర్మవరం:** ధర్మవరం మండలంలోని బడన్నపల్లి గ్రామానికి చెందిన లలిత కాపురానికి రాలేదని భార్యపై, మెట్టినింటికి పంపలేదని అత్తపై వేటకొడవలితో దాడి చేశాడు. లలిత భర్త అంతటితో ఆగలేదు.. తన కుమారుడిని బైక్ పై ఎక్కించు కొని వెళ్లిపోవడంతో ఆ పసికందును ఏం చేస్తాడోనని అందరూ ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తమ సిబ్బందిని రంగంలోకి దింపి, అన్ని జిల్లాల పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇచ్చారు. పొరుగున ఉన్న కడప జిల్లా వేంపల్లి ప్రాంత పోలీసులకూ సమాచారం ఇచ్చారు. స్థానిక పోలీసుల సహాయంతో ధర్మవరం పోలీసులు నిందితున్ని భూమయ్య గారిపల్లి గ్రామంలో గంటల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నున్న ఏడేళ్ల కుమారుడినీ సురక్షితంగా కాపాడగలిగారు. పిల్లవాడిని సురక్షితంగా కాపాడినందుకు డిజిపి, ధర్మవరం డిఎస్పి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి రివార్డులు ప్రకటించారు.

## పిల్లల మిస్సింగ్ కేసులో సమయానికి స్పందించిన పోలీసులు

**విశాలాంధ్ర-బత్తలపల్లి:** మండలంలోని సూర్యచంద్రపురం గ్రామానికి చెందిన కుల్లాయప్ప భార్య శాఖ భవాని, భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా తన ముగ్గురు బిడ్డలతో చెప్పా పెట్టకుండా వెళ్లిపోవడంతో భయాందోళనతో ఈ విషయాన్ని 100 డయల్ కు సమాచారం అందించడంతో వెంటనే ఎస్పీ వీ. రత్న వెంటనే వీరి ఆచూకీ తెలుసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు, పోలీసులు ముమ్మరంగా బస్టాండు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడలిలో ముమ్మరంగా గాలించారు. బత్తలపల్లి సిఐ, ఎస్ఐల పర్యవేక్షణలో ఏఎస్ఐ విజయ్‌కుమార్, కానిస్టేబుల్ గోపాల్‌ను పంపించి గాలింపు చర్యలు చేపట్టారు. ఎల్లనూరు మండలంలోని చిలమకూరు గ్రామంలో వారి పుట్టినిల్లు కావడంతో అక్కడ వెళ్లి గలింపు చర్యలు చేశారు, వారి బంధువుల సమాచారం మేరకు పులివెందులలో ఉన్నారని సమాచారంతో అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యులతో ఆరాధియగా వారి మేనత్త ఇంట్లో తప్పిపోయిన తల్లి, ముగ్గురు పిల్లలు ఉన్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు తెల్లవారుజామున నాలుగు గంటల కు వారి జాగ్రత్తగా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు పై విచారించి తగిన సమయంలోనే బాధ్యతలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని చేదించే విధంగా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు తప్పిపోయిన వారిని 6 గంటలలోపే పట్టుకొని వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం పట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా మడివాల మాచిదేవుని జయంతి

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని శిరిడి సాయిబాబా ఆలయం వెనుక ఉన్న గంగమ్మ ఆలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రజకుల కులదైవమైన మడివాల మాచిదేవుని జయంతి వేడుకలను రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించు కున్నారు. టిడిపి నాయకులు పూజలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన అన్నదానాన్ని టిడిపి నాయకులు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, టిడిపి రజక సాధికార సమితి హిందూపురం పార్లమెంట్ కన్వీనర్ మాల్యవంతం నారాయణస్వామి, టిడిపి నాయకులు జైలర్ వెంకటేష్, మాధవరెడ్డి, మస్తానప్ప, ముత్యాలు, వెంకటేష్, మురళి, సాకే రమేష్ పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతోనే సమస్యలు పరిష్కారం

**విశాలాంధ్ర-ధర్మవరం:** ఐక్యమత్యంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ధర్మవరం చేనేత నాయకులు పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో ఏర్పాటు చేసిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సమావేశంలో ధర్మవరం చేనేత నాయకులు మాట్లాడుతూ నిరంతరం పోరాడినప్పుడే సమస్యలు సులభతరంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇటీవలే ధర్మవరంలో చేనేత వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించడానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాదు రాజకీయాలు కతీతంగా సన్మానించారని తెలిపారు. కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పరిసే సుధాకర్, గద్దం శ్రీనివాసులు, గుద్దిటి రాము, జయశ్రీ, గిర్రాజు రవి, గుండా పుల్లయ్య, బీరే శ్రీనివాసులు, నీలూరి శ్రీనివాసులు, చెలిమి శివరాం, ఉడుగుండ్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 3, ఫిబ్రవరి 2025



## స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్నది కీలక పాత్ర

-పేరూరులో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణలో

ఎమ్మెల్యే పరిటాల సునీత

**విశాలాంధ్ర-రామగిరి:** నాడు దేశాన్ని పాలిస్తున్న బ్రిటీష్ వారి ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరులో తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజినప్ప హాజరయ్యారు. ముందుగా గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు వడ్డెర కులస్థులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి తరం స్వాతంత్ర సమరయోధుడుగా పేరుగాంచిన వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షుడిగా పని చేస్తూ, రైతులపై బ్రిటిష్ వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. బ్రిటీష్ వారితో జరిపిన పోరాటంలో 39ఏళ్ల వయసులోనే వీర మరణం పొందారన్నారు. ఇంతటి గొప్ప నాయకత్వ పోరాట పటిమ ఉన్న వడ్డే ఓబన్నను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇలాంటి స్వాతంత్ర సమరయోధుని విగ్రహాన్ని పేరూరులో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వడ్డెర్లకు మొదటి నుంచి రాజకీయ ప్రాధాన్యం కల్పించింది టీడీపీనేనన్నారు. వడ్డే ఓబన్న జయంతిని కూడా అధికారికంగా నిర్వహించింది ఈ ప్రభుత్వమేనన్నారు.

## జగన్‌ను విమర్శించే స్థాయి మంత్రి సవితకు లేదు..

మాజీ మంత్రి శంకర్ నారాయణ

**విశాలాంధ్ర-పెనుకొండ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీనివా ద్వారా కృష్ణా జలాలు అన్ని చెరువులు నింపిన ఘనత గత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ మంత్రి శంకర్ నారాయణ తెలిపారు. ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మంత్రి సవితమ్మ నియోజక వర్గంలో ఉన్న సమస్యలపైన దృష్టి పెట్టకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడం పనిగా పెట్టుకోవడం తగదన్నారు. సవితకు ఆ స్థాయి లేదని అన్నారు. గత ఆగస్టు నుండి శ్రీశైలం నుండి పంపింగ్ ద్వారా జీడిపల్లి రిజర్వాయర్‌కు నీరు చేరుతున్న నువ్వు ప్రాతినిధ్యం వహిస్తున్న పెనుకొండ నియోజకవర్గంలో ఫిబ్రవరి మొదలైన ఒక్క చెరువుకు నీరు అందలేదంటే మంత్రి సవిత అవగాహన రాహిత్యానికి అర్థం పడుతుంది అన్నారు. ఇప్పటి కే కదిరి, పుట్టపర్తి, రాప్తాడు, నియోజకవర్గల్లో నీరు అందించటా నికి అక్కడి పాలకులు కృషి చేస్తున్న మంత్రిగా ఉండి పెనుకొండ నియోజకవర్గానికి చుక్క నీరు ఇప్పటివరకు రాలేదంటే ఇక్కడి రైతాంగం పై నీకున్న ప్రేమ ఇదేనా చంద్రబాబు దృష్టిలో పడటానికో లేక లోకేష్ దృష్టిలో పడటానికో రోజు జగన్ ని తిడుతూ నీ జిమ్మిక్కు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు మీకిచ్చిన అవకాశాన్ని ప్రజల అవసరాలు తీర్చడానికి ఉపయోగించండి అంటూ మంత్రి సవితపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఆయనతో పాటు సోమందేపల్లి ఎంపీపీ వెంకటరత్నం, గోరంట్ల ఎంపీపీ, మూర్తి, పెనుకొండ ఎంపీపీ గీతా రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూఖన్, పాటూరి శంకర్ రెడ్డి, బుల్లెట్ బాబు, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, సమరసింహా రెడ్డి, ఇతర సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16న నిరుద్యోగులకు జాబ్ మేళా

– ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** ఉద్యోగ యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కోసం భారీ మెగా మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 16న పుట్టపర్తి టిడిపి పార్టీ కార్యాలయంలో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో వివిధ కంపెనీల ప్రతినిధులు 50 వరకు పాల్గొంటారన్నారు. ఈ 50 కంపెనీలలో సుమారు 2000 ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. 10, ఇంటర్, ఏదైనా డిగ్రీ కల వారందరూ అరుహులైనన్నారు. ప్రముఖ కంపెనీ ప్రతినిధులు పాల్గొంటున్న ఈ జాబ్ మేళా 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుకు విద్య మీ సర్టిఫికెట్, ఆధార్, తదితర ధ్రువీకరణ పత్రాలు జతపరచాలన్నారు. మరిన్ని వివరాలకు 9676739851 లేదా 9347860852 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు అన్నారు.

## సామాన్య ప్రజలకు ప్రాయోజనకరం లేని బడ్జెట్

సిపిఐ మండల కార్యదర్శి

చెల్లా శ్రీనివాసులు

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో సామాన్యులకు ప్రయోజనం చేకూరలేదని సిపిఐ మండల కార్యదర్శి చెల్లా శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేశారు, ముదిగుబ్బలో ఆయన మాట్లాడుతూ పేదలకు, రైతులకు బడ్జెట్ ఉపయోగపడలేదన్నారు కేవలం ధనికులకు, ఆర్థికంగా అభివృద్ధి చెందిన కార్పొరేట్ వ్యక్తులకు ఉపయోగ పడేలా ఉందన్నారు,ముఖ్యంగా రైతులకు ప్రయోజనం చేకూర లేదని రైతులను, పేదలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ప్రవేశపెట్టాల్సి ఉందన్నారు.

## వైసిపి నాయకుని పరామర్శించిన మాజీ మంత్రి మాలగుండ్ల

**విశాలాంధ్ర-గోరంట్ల :** మండలంలోని మల్లాపల్లి గ్రామానికి చెందిన మాజీ డిలర్ వైసిపి నాయకుడు మల్లికార్జున ఆరోగ్యరీత్యా చికిత్స చేయించుకుని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు ఆదివారం మల్లాపల్లి పంచాయతీ వైసీపీ నాయకులతో కలసి మాజీమంత్రి మాలగుండ్ల శంకరనారాయణ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్ ఖాన్, పెనుకొండ ఎంపీపీ గీత రామ్మోహన్‌రెడ్డి, గోరంట్ల ఎంపీపీ ప్రమీల మూర్తి, బుల్లెట్ బాబు, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు విలువ చేసే స్థలంపై భూ వ్యాపారుల కన్ను

రహస్యంగా పావులు కదుపుతున్న స్థిరాస్తి వ్యాపారులు

**విశాలాంధ్ర-పెనుకొండ :** పట్టణంలోని ఎన్టీఆర్, వైయస్సార్, కాలనీల వద్ద బెంగళూరు లేవట్ ఆనుకొని ఉన్న 10 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిపై కన్నేసిన పలువురు స్థిరాస్తి వ్యాపారులు అధికార పార్టీ నాయకులు అండ దండలతో రహస్యంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం పట్టణంలోని సర్వే నంబర్ 260-1లో 2. 73 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది కొన్నేళ్ల కిందట బెంగళూరు లేఔట్ కు ఆనుకొని ఉన్న ఈ విలువైన భూమి సెంటు 5 లక్షల పైబడి పలుకుతుంది అప్పట్లో ఆక్రమణలకు తెరలేపారు, దీంతో అప్పటి అధికారులు ఆక్రమణకు గురికాకుండా చుట్టూ కంచవేసి బోర్డు నాటించారు, ప్రస్తుతం విలువైన భూమికి సంబంధించి స్థిరాస్తి వ్యాపారులు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై ప్రభుత్వ లేఔట్ పేరుతో అక్రమంగా పట్టాలు పొంది భూమి కాజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఈ భూమికి సంబంధించి ఇటీవల జిల్లా అధికారుల దృష్టికి ఫిర్యాదులు వెళ్లాయి, ప్రభుత్వ భూమిపై కన్నేసిన కబ్జా కోరలు స్థిరాస్తి వ్యాపారులు విలువైన భూమిని కాజేసేందుకు అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం ఇప్పటికైనా అధికారులు పాలకుల స్పందించి విలువైన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇలాంటి ఆక్రమణలు చేయడం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ఉందని చర్చించుకుంటున్నారు, కొందరు కావాలని ఇలాంటి వాటికి తెరలేపుతున్నారని నాయకుల వాదన. వీటపై అధికారులు దృష్టి పెట్టాలని అలాగే నాయకులకు కూడా ఇలాంటి ప్రభుత్వ భూములపై కన్నేసి వ్యాపారాలు చేసుకోవడం మంచిది కాదని హితవు పలుకుతున్నారు.

**ఆక్రమణలు కాకుండా అడ్డుకుంటాం... సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు**

ఈ స్థలం విషయంలో ఇప్పటివరకు పలుమార్లు అధికారులకు పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరామని, పేదలకు ఇంటి స్థలం లేక చాలా ఇబ్బందులు పడుతూ ఉంటే దళారులు ఇలాంటి వ్యవహారాలు చేయడం మంచి పద్ధతి కాదని సీపీఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు అన్నారు. అధికారులు వెంటనే స్పందించి పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు అలాగే గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేని సంప్రదించగా కుల సంఘాలు కమ్యూనిటీ భవనాల కోసం కేటాయించామని చెప్పారని కానీ ఇలాంటి వార్తలు తెలిసిన తర్వాత వెంటనే అధికారులు స్పందించి ఆ ఖాళీ స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తే పట్టణం అభివృద్ధి చెందుతుందని సూచనలు చేస్తున్నామని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ తరఫున తెలిపారు.

## సీపీఐ సభ్యత్వాలు స్వీకరిద్దాం .. పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

**విశాలాంధ్ర-కదిరి :** సీపీఐ సభ్యత్వాలు స్వీకరిద్దామని పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి కదిరప్ప తెలిపారు. ఆదివారం సిపిఐ, ఏబి బర్ధన్ కాలనీలలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలపై పైన కాలనీ వాసులతో చర్చించారు. 2025 పార్టీ సభ్యత్వాన్ని సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాలు స్వీకరించి బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. కాలనీలలో ప్రధానంగా సిసి రోడ్లు,విద్యుత్ త్రాగునీరు ప్రధాన సమస్యలుగా ఉన్నాయని, ఉపాధి హామీ కార్మికులకు జాబ్ కార్డులు లేనివారికి జాబ్ కార్డులు నమోదు చేయించి ఉపాధి హామీ కల్పన కోసం ఎంపీడీఓ పోలప్ప దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కాలనీ వాసులకు భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమణ, జిల్లా కౌన్సిల్ కొండయ్య, కదిరి మండలం సీపీఐ నాయకులు ఆంజనేయులు, నరసింహులు రంగప్ప పాల్గొన్నారు.

## పేదలకు మాటలు- పెద్దలకు మూటలులా కేంద్ర బడ్జెట్

పెనుకొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నరసింహులు

**విశాలాంధ్ర-గోరంట్ల:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని పెనుకొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నరసింహులు ఆరోయించారు,దేశ ప్రధాన సమస్యలైనా నిరుద్యోగం అధిక ధరలు రైతులకు గిట్టుబాటు ధర, రైతుల రుణమాఫీ, ఉపాధి హామీ పథకం తదితర ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్ లో ఎలాంటి పరిష్కారము చూపలేదన్నారు, మన రూపాయి విలువ తీవ్రంగా పతనమవుతున్నదన్నారు, కేవలం బిజెపి, ఎన్డీఏ అనుకూల కార్పోరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చడానికి వాటి షేర్ మార్కెట్ విలువ పెంచడానికి, స్థిరీకరించడానికి ఈ బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు, కేవలం అంబానీ,ఆదాని మరియు బీహార్ రాష్ట్ర ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు, ఇక మన రాష్ట్రానికి సంబంధించి విభజన పెండింగ్ ప్రాజెక్టులు అయిన ప్రత్యేక హోదా, పోలవరానికి అత్యధిక నిధులు, విశాఖ ఉక్కుకు సొంత గనులు, కడప స్టీల్ ప్లాంట్ కర్మాగార నిర్మాణం, దిగరాజపట్నం ఓడరేవు తదితరాంశాలకు ఈ బడ్జెట్‌లో ఎక్కడ నిధులు కేటాయించలేదన్నారు, మన రాష్ట్ర ఎంపీల దయాదాక్షిణాలపై ఆధారపడి నడుస్తున్న కేంద్ర ప్రభుత్వంలో మనకు మన రాష్ట్రానికి జరిగిన అవమానం చాలా సిగ్గుచేటన్నారు,

## కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్దాం

జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్

**విశాలాంధ్ర-కదిరి:** చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్దామని జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలో ఏపీ ఎన్జీవో హోంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కాయల చలపతి అధ్యక్షతన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. జనసేన ఇంచార్జీ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ జన సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వెళ్ళాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అంతా కలిసికట్టుగా పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు, మునిసిపల్ ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శివశంకర్, లక్ష్మణ, అంజిబాబు, ప్రతాఫ్, కిన్నెర, మహేష్, రాజేంద్ర ప్రసాద్, రెడ్డెమ్మ, పాల్గొన్నారు.

## పేద ప్రజలందరికీ కంటి వెలుగు

**విశాలాంధ్ర-ధర్మవరం:** పేద ప్రజలందరికీ కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యమని యూవర్స్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్, క్యాంపు చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు, క్యాంపు చైర్మన్లు మాట్లాడుతూ ఈ కంటి వైద్య శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ -శ్రీ సత్య సాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి-బెంగళూరు (బెంగళూరు వెస్ట్ లయన్స్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి) సంయుక్తంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 30 సంవత్సరాల నుండి ధర్మవరం పరిసర ప్రాంతాల ప్రజలకు, వేల మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించి, కంటి చూపులు ప్రసాదించడం జరిగిందని తెలిపారు. బెంగళూరు ఆసుపత్రి వైద్యులచే కంటి శుక్లములు ఉన్నవారిని పరీక్షించి ఉచితంగా ఐఓఎల్ ఆపరేషన్లు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారిని బెంగళూరుకు ప్రత్యేక బస్సు నందు తీసుకొని వెళ్లి ఉచితముగా కంట్లో లెన్స్ అమర్చి ఆపరేషన్లు చేసి తిరిగి ప్రత్యేక బస్సులో ధర్మవరంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నామాల శ్రీనివా సులు, పెనుజురి నాగరాజు, నాగార్జున చాంద్‌బాషా, సత్రశాల మల్లికార్జున, గర్రె రమేష్ బాబు, ఓవి. ప్రసాద్, సికిందర్, సుంకుసుకుమార్, సి కె. రామాంజనేయులు పాల్గొన్నారు.

## 3 నుంచి గుర్రప్ప స్వామి గ్రామోత్సవం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని కోటలో గల శ్రీ గుర్రప్ప స్వామి గుడి పునః ప్రారంభోత్సవ వేడుకలు ఈనెల 1వ తేదీ నుండి మూడవ తేదీ వరకు అంగరంగ వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారని అధ్యక్షులు చంద్ర, దాతలు, భక్తాదులు తెలిపారు. మొదటి రోజు గంగపూజ, కలశస్థాపన, నవగ్రహ, నాగ పూజలు, అంకురార్పణం ప్రధాన అర్చకులు నరసింహులు, శిష్య బృందం అరుణ్ శర్మ, నవీన్ శర్మ, రాధాకృష్ణ శర్మ, పని శర్మ, రఘు శర్మలు వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చంద్ర మాట్లాడుతూ గుర్రప్పస్వామి గుడి పునః ప్రారంభోత్సవం (శివుడు) దాతల సహకారంతో చేపట్టామని తెలిపారు. సోమవారంతో ఈ కార్యక్రమాలు పూర్తవుతాయన్నారు విగ్రహ ప్రతిష్టకు సంబంధించిన విగ్రహాలకు పాలాభిషేకం, జలాభిషేకం అర్చకులు నిర్వహించారు. తదుపరి అన్నదానం చేశారు. సాయంత్రం గుర్రప్ప స్వామివారిని పురవీధులలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ సభ్యులు సుధాకర్, గంగాధర్, ప్రభాకర్, శశిధర్, సోమశేఖర్, రమేష్, రాము, రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఘనంగా కాకతీయ విద్యానికేతన్ వార్షికోత్సవం




**విశాలాంధ్ర-ధర్మవరం :** పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 15వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా యాజమాన్యం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు, టూ టౌన్ సీఐ రెడ్డప్ప, ఎంఈఓలు రాజేశ్వరి గోపాల్ నాయక్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సేట్టిపి జయ చంద్రారెడ్డి హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో టౌన్ ఫస్ట్ వచ్చిన నిత్యశ్రీని వారు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించుకొని టెక్నాలజీతో ఎదగాలని తెలిపారు. వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు సెట్టిపి రామిరెడ్డి, చిన్న కిష్టమ్మ, కరెస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్స్ సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

## ఘనంగా 20వ ఉపాధి హామీ పథకం ప్రారంభోత్సవం

**విశాలాంధ్ర-ధర్మవరం :** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం విభాగం సిబ్బంది ఆధ్వర్యంలో 20వ ఉపాధి హామీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఏపీఓ అనిల్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పథకాన్ని ఫిబ్రవరి 2వ తేదీ 2006వ సంవత్సరం నార్పల మండలం బండ్లపల్లి గ్రామం నందు మన్మోహన్ సింగ్ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి గ్రామీణ కూలీల స్థితిగతులను మార్చుట కోసం కేంద్ర ప్రభుత్వం 20వ ఉపాధి హామీ చట్టం ద్వారా ఈ పథకాన్ని రూపొందించిందన్నారు. ఆనాటి కూలీ రేటు 80 రూపాయల నుండి నేడు 300 రూపాయల వరకు చేరిందని, పథకం అమలులో కూడా సాంకేతికను వినియోగించడం ద్వారా సత్ఫలితాలను సాధించడమే కాకుండా పారదర్శకతను కూడా పాటించడం, పనుల కల్పనలో కూడా సహజ వనరుల అభివృద్ధితో పాటు పేద రైతులకు పండ్లతోటల పెంపకం, భూ అభివృద్ధి పనులు, పాడి పెంపకం కోసం గోకులం నిర్మాణములో పశు గడ్డి క్షేత్రాలు ,మల్బరీ షేడ్స్ ,మల్బరీ పెంపకం వంటి పనులు కూడా సమర్థవంతంగా చేపట్టడం జరుగుతోందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో కూడా అగ్రస్థానంలో ఉపాధి హామీ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఏలు చంద్రకళ, భారతి, ఎఫ్ఏలు జయకృష్ణ, సదాశివ, రామ్మోహన్, చంద్రశేఖర్, విశ్వనాథ్, అశోక్ కుమార్, చంద్రశేఖర్, పురుషోత్తం, శ్రీనివాసులు, చౌదరి, సివోలు లక్ష్మి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి..

**విశాలాంధ్ర- బత్తలపల్లి :** మండలంలోని కోడేకండ్ల గ్రామానికి చెందిన నాగోతి కిష్టప్ప(64) రైలు కిందపడి మృతి చెందాడు. ఉదయం నుంచి ఇంటి దగ్గర కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు అయితే చిన్నేకుంటపల్లి సమీపంలో రైలు పట్టాలపై వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికుల సమాచారం మేరకు ధర్మవరం రైల్వే పోలీసులు పరిశీలించారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## కేంద్ర బడ్జెట్‌లో మైనారిటీలకు మొండిచేయి

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** కేంద్రం ప్రకటించిన బడ్జెట్లో మైనారిటీలకు మొండిచేయి చూపించిందని ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బడ్జెట్లో మైనారిటీలకు కేవలం రూ.3350 కోట్లు మాత్రమే ప్రకటించించిందని, ఇది గత బడ్జెట్‌తో పోలిస్తే కేవలం రూ.168 కోట్లు మాత్రమే పెరిగిందన్నారు. పూర్తి బడ్జెట్లో మైనారిటీలకు కేటాయించింది కేవలం 0.066 శాతం మాత్రమే అన్నారు. మైనారిటీల విద్యాభివృద్ధి కోసం కేటాయించిన నిధులు కూడా నిరాశాజనకంగా ఉన్నాయని, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్పుల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మదర్సాలు మరియు మైనారిటీల విద్యా పథకాల కేటాయింపులో కోత విధించడం బాధాకరమన్నారు

## దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

**విశాలాంధ్ర-గుడిబండ:** మండలంలోని చిగతుర్పి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామస్తులు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భోజరాజు, పత్రికా విలేకరులు తిమ్మప్ప,శ్రీధర్, స్థానిక నాయకులు నాగరాజు, లక్ష్మీనారాయణ, ప్రకాష్, లింగయ్య, మంజునాథ్, పాల్గొన్నారు.

## వివాహ వేడుకలు హాజరైన మాజీ ఎమ్మెల్సీ

**విశాలాంధ్ర-అమరాపురం:** మండల పరిధిలోని గౌడన్న కుంట గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఉగ్ర నరసింహ అన్న నాగరాజు కుమార్తె వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా మడకశిర రథసారథి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు ఉండుముల తిప్పే స్వామి హాజరయ్యారు.

## ఏడేళ్ల బాలుడిని సురక్షితంగా కాపాడిన ధర్మవరం పోలీసులు

**విశాలాంధ్ర-ధర్మవరం:** ధర్మవరం మండలంలోని బడన్నపల్లి గ్రామానికి చెందిన లలిత కాపురానికి రాలేదని భార్యపై, మెట్టినింటికి పంపలేదని అత్తపై వేటకొడవలితో దాడి చేశాడు. లలిత భర్త అంతటితో ఆగలేదు.. తన కుమారుడిని బైక్ పై ఎక్కించుకొని వెళ్లిపోవడంతో ఆ పసికందును ఏం చేస్తాడోనని అందరూ ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తమ సిబ్బందిని రంగంలోకి దింపి, అన్ని జిల్లాల పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇచ్చారు. పొరుగున ఉన్న కడప జిల్లా వేంపల్లి ప్రాంత పోలీసులకూ సమాచారం ఇచ్చారు. స్థానిక పోలీసుల సహాయంతో ధర్మవరం పోలీసులు నిందితున్ని భూమయ్య గారిపల్లి గ్రామంలో గంటల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నున్న ఏడేళ్ల కుమారుడినీ సురక్షితంగా కాపాడగలిగారు. పిల్లవాడిని సురక్షితంగా కాపాడినందుకు డిజిపి, ధర్మవరం డిఎస్పి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి రివార్డులు ప్రకటించారు.

## పిల్లల మిస్సింగ్ కేసులో సమయానికి స్పందించిన పోలీసులు

**విశాలాంధ్ర-బత్తలపల్లి:** మండలంలోని సూర్యచంద్రపురం గ్రామానికి చెందిన కుల్లాయప్ప భార్య శాఖ భవాని, భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా తన ముగ్గురు బిడ్డలతో చెప్పా పెట్టకుండా వెళ్లిపోవడంతో భయాందోళనతో ఈ విషయాన్ని 100 డయల్ కు సమాచారం అందించడంతో వెంటనే ఎస్పీ వీ. రత్న వెంటనే వీరి ఆచూకీ తెలుసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు, పోలీసులు ముమ్మరంగా బస్టాండు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడలిలో ముమ్మరంగా గాలించారు. బత్తలపల్లి సిఐ, ఎస్ఐల పర్యవేక్షణలో ఏఎస్ఐ విజయ్‌కుమార్, కానిస్టేబుల్ గోపాల్‌ను పంపించి గాలింపు చర్యలు చేపట్టారు. ఎల్లనూరు మండలంలోని చిలమకూరు గ్రామంలో వారి పుట్టినిల్లు కావడంతో అక్కడ వెళ్లి గలింపు చర్యలు చేశారు, వారి బంధువుల సమాచారం మేరకు పులివెందులలో ఉన్నారని సమాచారంతో అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యులతో ఆరాధియగా వారి మేనత్త ఇంట్లో తప్పిపోయిన తల్లి, ముగ్గురు పిల్లలు ఉన్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు తెల్లవారుజామున నాలుగు గంటల కు వారి జాగ్రత్తగా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు పై విచారించి తగిన సమయంలోనే బాధ్యతలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని చేదించే విధంగా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు తప్పిపోయిన వారిని 6 గంటలలోపే పట్టుకొని వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం పట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా మడివాల మాచిదేవుని జయంతి

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని శిరిడి సాయిబాబా ఆలయం వెనుక ఉన్న గంగమ్మ ఆలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రజకుల కులదైవమైన మడివాల మాచిదేవుని జయంతి వేడుకలను రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. టిడిపి నాయకులు పూజలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన అన్నదానాన్ని టిడిపి నాయకులు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, టిడిపి రజక సాధికార సమితి హిందూపురం పార్లమెంట్ కన్వీనర్ మాల్యవంతం నారాయణస్వామి, టిడిపి నాయకులు జైలర్ వెంకటేష్, మాధవరెడ్డి, మస్తానప్ప, ముత్యాలు, వెంకటేష్, మురళి, సాకే రమేష్ పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతోనే సమస్యలు పరిష్కారం

**విశాలాంధ్ర-ధర్మవరం:** ఐక్యమత్యంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ధర్మవరం చేనేత నాయకులు పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో ఏర్పాటు చేసిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సమావేశంలో ధర్మవరం చేనేత నాయకులు మాట్లాడుతూ నిరంతరం పోరాడినప్పుడే సమస్యలు సులభతరంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇటీవలే ధర్మవరంలో చేనేత వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించడానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాదు రాజకీయాలు కతీతంగా సన్మానించారని తెలిపారు. కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పరిసే సుధాకర్, గద్దం శ్రీనివాసులు, గుద్దిటి రాము, జయశ్రీ, గిర్రాజు రవి, గుండా పుల్లయ్య, బీరే శ్రీనివాసులు, నీలూరి శ్రీనివాసులు, చెలిమి శివరాం, ఉడుగుండ్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 03, ఫిబ్రవరి 2025

# ఏరులై పారుతున్న మురుగు నీరు

- అడుగు తీసి అడుగు వేయలేకపోతున్న గ్రామస్తులు
- డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం, విదేశీయులతో నిత్యం కిటికీటలాడే ప్రాంతం. జిల్లా కేంద్రమైన మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ లేక అస్తవ్యస్తంగా తయారైంది. సంవత్సరాలు గడుస్తున్నా దాని గురించి పట్టించుకున్న నాథుడే లేడు. రోడ్లపైనే మురికినీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దుర్గంధం భరించ లేకపోతున్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, నాయకులు మారుతున్నారు, మున్సిపల్ కమిష నర్లు మారుతున్నారు,కానీ ఆ గ్రామంలో సమస్య ను పరిష్కరించేనాథుడు కనిపించలేదు. అధికారులు నాయకులు ఈ సమస్యను పరిష్కరించడం మాని ఆ గ్రామస్తులకు మరో సమస్య తెచ్చిపెట్టారు. సమస్యలు ఏంటో తెలియాలంటే ఆ గ్రామానికి వెళ్లాల్సిందే, పుట్టపర్తిలో ప్రధాన రోడ్లు బాగున్నప్పటికీ మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి 12,13,14 వార్డుల్లో గత పది సంవత్సరాలుగా నిత్యం మురుగునీరు వీధుల్లో పారుతున్నా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఏడాది పొడుగునా ఈ గ్రామంలో రోడ్లపై పురుగునీరు ప్రవహిస్తూనే ఉంటుంది. ఎనుములపల్లి గ్రామం లో మూడు వార్డుల్లో కలిపి దాదాపు 2000 కుటుంబాలు, 5వేల జనాభాతో జీవిస్తున్నారు. రోడ్లపై నిత్యం మురుగు ప్రవహిస్తుండడంతో వీరంతా తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం రోడ్లపై నీరు పారుతుండడంతో పాచి పట్టి పోయాయి. అడుగు తీసి అడుగు బయట పెట్టలేకపోతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఎక్కడ జారి కింద పడతామో అని ఆందోళన చెందుతున్నారు. డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్న ఆ గ్రామస్తులకు, అధికారులు మరో సమస్య తెచ్చిపెట్టారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి వీధికి సిమెంటు రోడ్లు వేసింది. కాని తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సహాయంతో 100 కోట్ల నిధులతో ప్రతి ఇంటికి మంచి నీటిని అందించాలని "అమృత్ పథకాన్ని" ప్రవేశపెట్టింది. దీనికోసం పైప్ లైన్ వేయడానికి ప్రతి వీధిలోను ఉన్న సిమెంటు రోడ్లను పగలగొట్టి గోతులమయం చేసి నాశనం చేశారు. ఇప్పుడు ఎనుములపల్లి గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్లు అన్నీ గోతులుపడ్డాయి. మురుగు నీరు అందులో చేరుతుండడంతో దోమలు ఉత్పత్తి అవ్వడమే కాక దుర్వాసన వెదజల్లుతోంది. ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఆ గోతుల్లో వృద్ధులు, వికలాంగులు, చిన్నారులు పడి కాళ్లు చేతులు విరుగగొట్టుకుంటున్నారు. వాహనదారులు అయితే వీధుల్లో వెళ్లాలంటే వారికి దేవుడు కనపడుతున్నాడు. మంచినీళ్లు ఇస్తామని చెప్పి రోడ్లు పగలగొట్టి తమకు లేని సమస్య తెచ్చి పెట్టారని గ్రామస్తులు వాపోతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా డ్రైనేజీ సమస్య తీరకపోగా, కొత్త సమస్యను తెచ్చి పెట్టారని ఆవేదన చెందుతున్నారు. గ్రామంలో చిన్నపిల్లలు చదివే అంగన్వాడి కేంద్రం చుట్టూ డ్రైనేజీ పొంగిపొర్లుతుండడంతో చిన్నారులు సైతం అందులో పడి గాయాల పాలవుతున్నట్టు స్థానికులు తెలిపారు. పాఠశాలకు, దేవాలయాలకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి కావడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన చెందారు. ఇప్పటికే సమస్యను పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళినా అదిగో, ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప మా మొర ఆలకించే నాథుడే లేకుండా పోయారంటూ స్థానికులు నిట్టూరుస్తున్నారు. సైడ్ కాలువలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, సైడ్ కాలవలు, రోడ్లు నిర్మించాలని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

## నడవాలంటే భయం

**లక్ష్మమ్మ, గ్రామస్తురాలు,ఎనుములపల్లి...**

వృద్ధురాలినైన నేను ఈ రోడ్లలో నడవాలంటే భయంగా ఉంది. రెండు రోజుల క్రితం ఈ రోడ్లో వస్తూ కాలు జారి కిందపడ్డాను. గాయాల పాలయ్యాను. ఇలా నేనొక్కరే కాదు చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే, అధికారులు స్పందించి మురుగు కాలువలు ఏర్పాటు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

## సమస్యను పరిష్కరించమంటే..మరో సమస్య

**కిష్టప్ప, గ్రామస్తుడు, ఎనుములపల్లి**

డ్రైనేజీ సమస్యను పరిష్కరించమంటే అధికారులు నాయకులు మరో సమస్యను తెచ్చిపెట్టారు. వీధుల్లో రోడ్లు ఎక్కడికక్కడ పగలగొట్టడంతో మురుగునీరు అందులో చేరుతోంది. ఆ గోతుల్లో పడి కాళ్లు చేతులు విరుగగొట్టుకుంటున్నాం. దోమలు అధికమయి రోగాల బారిన పడుతున్నాము. మున్సిపల్ అధికారులు కూడా గ్రామంలో ఫాగింగ్ చేయక 10 సంవత్సరాలు అవుతోంది. మా సమస్యను ఉన్నతాధికారులే పరిష్కరించాలని, మురుగునీటి కాలువలు, రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను.

## అధికారుల నిర్లక్ష్యం...

ఈ సమస్యపై ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్లకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదు. ఈ సమస్యతో గ్రామస్తులు మొత్తం తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎస్సీ, బీసీ కాలనీల్లో మురుగు రోడ్లపై పారుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు అందులోనే నడుచుకుంటూ వెళుతున్నారే కానీ సమస్యను మాత్రం పరిష్కరించడం లేదు. ప్రజలు తరచుగా వ్యాధుల బారిన పడుతున్నాగాని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం సిగ్గు చేటు. వెంటనే చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నాను.

# ఖురాన్ నియమాలపై అవగాహన పరీక్షలు

**విశాలాంధ్ర-గుత్తి:** పట్టణం షాఅలీ నగర్ బీసీ కాలనీలోని మదరస ఎ ఇస్లామియ సుహ్రార్దియా, మసీద్ దే సుహ్రార్దియాలో మద్రస- ఎ ఇస్లామియ సుహ్రార్దియా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ భాష ఆధ్వర్యంలో ఖురాన్ పాఠానికి సంబంధించిన నియమాలపై విద్యార్థులకు ఆదివారం అవగాహన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్రస ఎ ఇస్లామియ సుహ్రార్దియా, మసీద్ దే సుహ్రార్దియా వ్యవస్థాపకులు సయ్యద్ అన్వర్ పాషా హుసేని సాహెబ్ హాజరు అయ్యారు. అనంతరం పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థుల కు ఖురాన్ పాఠానికి సంబంధించిన నియమాలపై ఈ అవగాహన పరీక్షలు నిర్వహిస్తామన్నారు.సుమారు 209 మంది విద్యార్థిని, విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఈ పరీక్షలకు పాల్గొన్నారు.అదేవిధంగాఈ పరీక్షలను గుత్తి, గుంత కల్లు,ఉరవకొండ,పెనుగొండ,తాడిపత్రి పట్టణ కేంద్రాలలో నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను కూడా అందజేస్తామని వారి సందర్భంగా తెలియజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు మదరసాలో భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మద్రస ఎ ఇస్లామియ సుహ్రార్దియా, మసీద్ దే సుహ్రార్దియా వ్యవస్థాపకులు సయ్యద్ అన్వర్ పాషా హుసేని సాహెబ్,మద్రస ఎ ఇస్లామియ సుహ్రార్దియా అధ్యక్షులు సయ్యద్ అఫ్జల్ భాష, మసీద్ దే సుహ్రార్దియా ముత వల్లి సయ్యద్‌షా ఇషాక్ బాషా హుస్సేనీ,మద్రస ఎ ఇస్లామియ సుహ్రార్దియా కార్యదర్శి గౌస్ సుహోరవర్ది, ఉపాధ్యక్షులు కార్పెంటర్ రఫీ, కోశాధికారి హుసేన్ భాష, ప్రధాన ఉపాధ్యాయులు హాఫీజ్ రఫీక్ నిజామి, పట్టణంలోని మసీదుల ముతవల్లీలు హాఫిజ్ బుర్హానుద్దీన్ ,హాఫిజ్ హుస్సేన్ ,హాఫిజ్ నయాఫ్, హాఫీస్ గౌస్, హాఫీజ్ సయ్యద్,హంజా, మదరస కమిటీ సభ్యులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీకే పార్థసారథి దంపతులు

**విశాలాంధ్ర-గోరంట్ల:** పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం లోని పాలసముద్రం పంచాయతీ బెల్లాల చెరువు గ్రామానికి చెందిన వాల్మీకి సాధికారిక కమిటీ స్టేట్ మెంబర్ చంద్ర కుమారుని వివాహానికి గోరంట్ల పట్టణం నందు గల రాజ్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించారు, సందర్భంగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి,కమలమ్మ దంపతులు మరియు అల్లుడు శశి భూషణ్ పటేల్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా టీడీప నాయకులు కార్యకర్తలు బీకే దంపతులకు ఘన స్వాగతం పలికారు.

## నేడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**విశాలాంధ్ర-గుడిబండ:** రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కరుణాకర్ తెలిపారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ శాఖల మండల అధికారులు ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరవ్వాలని తెలిపారు. అలాగే మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

## అంత్య క్రియలకు చేయూత

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని 29వ వార్డు డిఎల్ఆర్ కాలనీకి చెందిన పుల్ల నాగరత్నమ్మ (65) ఆకస్మికంగా మృతి చెందింది. మృతురాలికి భర్త తప్ప ఎవ్వరు కూడా ఆసరాగాలేరు. గతంలో ఉన్న ఒక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అంత్యక్రియలు జరపడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని తారక్ చేయుట ట్రస్ట్ వారికి తెలియజేశారు. దీంతో తయారుచేయుట ట్రస్ట్ వారు ప్రముఖ పట్టణ దాత సందా రాఘవ కు విషయాన్ని తెలియజేయడంతో, వారు దాతృత్వంతో ఎనిమిది వేల రూపాయలను భర్త పుల్ల నాగభూషణకు తారక్ చేయుట ట్రస్ట్ ద్వారా అందించడం జరిగిందని తెలిపారు. సమయానికి అంత్యక్రియలకు సహాయం అందించిన సందా రాఘవకు, తారక్ చరిత్ర ట్రస్ట్ కు భర్త కృతజ్ఞతలు తెలియజేశారు.

## వ్యర్థాలను స్మశాన వాటికలో వేస్తే చర్యలు తప్పవు

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** కర్ణాటక నాగేపల్లి రోడ్డులోని కూరగాయల మార్కెట్ వ్యర్థాలను స్మశాన వాటికలో వేస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కూరగాయల మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శనివారం నిర్వహించే కూరగాయల సంత సందర్భంగా వ్యర్థాలను స్మశాన వాటికలోకి వేస్తుండటం వల్ల పారిశుద్ధ్యం లోపిస్తోందన్నారు. స్మశాన వాటికను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం స్మశాన వాటికలోని చెత్తాచెదారం తొలగిస్తున్నామని, భవిష్యత్తులో ఎవరు ఇక్కడ వ్యర్థాలను వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ ప్రహల్లాద హెచ్చరించారు.

## వైసీపీ నాయకుడు మృతికి సంతాపం

**విశాలాంధ్ర-పెనుకొండ:** మండల పరిధిలోని కురుబవాండ్లపల్లి గ్రామంలో వైసీపీ నాయకుడు హరిజన నరసింహులు60 సంవత్సరాలు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు, విషయం తెలుసుకున్న మండల వైసీపీ నాయకులు మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మృతదేహాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారిని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు చెన్నకేశవులు, వైస్ సర్పంచి రామాంజనేయులు, బొగ్గు నరసింహులు, హనుమన్న, నాగార్జున, లింగే ష్, హరిజన మల్లీ, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాసలు చేసిందని సీపీఎం నాయకుడు లోకేశ్ అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టింది. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదు. విశాఖ రైల్వే జోన్, ఎన్ ఐటీ, ఐఐటీ, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, ఐఐఎస్ ఈఆర్, గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్,. వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదు, రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాన్నే పదే పదే ప్రస్తావించారు తప్ప కొత్తగా కేటాయింపు లేదు. గత బడ్జెట్ లో రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం జిల్లాలను వెనుకబడిన ప్రాంతాలకుగా గుర్తించినా ఒక్కపైసా ఇవ్వలేదు. ఈ బడ్జెట్లో వాటి ఊసుకూడా లేదు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది.. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలి. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపిలు కేంద్రాన్ని నిలదీయాలి. ఈ దగాకోరు బడ్జెట్ను రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించాలి. అయితే మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్కు గతేడాది రూ.8,622 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్లో రూ.3,295 కోట్లు కేటాయించింది. అంటే గతేడాది కంటే బడ్జెట్ లో రూ.5,327 కోట్లను తగ్గించింది. ఆర్భాటంగా ప్రకటించిన రూ.11,440 కోట్లు ప్యాకేజీ ప్రస్తావన లేదు. స్టీల్ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదల గురించి మాట్లాడకపోవడం మోసం చేయడమే. విభజన హామీల్లో భాగంగా ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావనా లేదు ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ ను ఈ బడ్జెట్ గాలికొదిలేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512. 50 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ.5,936 కోట్లు కేటాయించింది. అయితే పునరావసం, పరిహారం ప్యాకేజీ గురించి స్పందించలేదు. 55 వేల కోట్లు తాజా అంచనాలకు 33 వేల కోట్లు తగ్గింది. నిర్వాసితులకు కోత విధించదానికే ప్రభుత్వం సిద్ధపడడం దుర్మార్గం. సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నాం.

# ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం.. మూత్రమయం

-కనీస మౌలిక వసతుల కల్పనలో విఫలమైన ఆర్టీసీ అధికారులు

-ఆర్టీసీ బస్టాండ్లో అడుగుపెడితే ముక్కు దులాలు పగలాల్సిందే

**విశాలాంధ్ర-తాడిపత్రి:** ఆర్టీసీ బస్టాండ్లో ఎటుచూసినా మూత్రమయమైనట్లు ప్రయాణికులు వాపోతున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల కిందట ఆర్టీసీ బస్టాండ్ నిర్మించినప్పుడు ప్రయాణికుల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించారు. తాడిపత్రి ఆర్టీసీ బస్టాండ్ మూడు జిల్లాల సరిహద్దు కావడంతో, రోజు రోజుకు ప్రయాణికుల రద్దీ పెరిగిపోతుంది. కానీ రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు కొత్తగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడం, ఉన్న మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడం, దుర్వాసన వెదజల్లుతోందన్నారు. ఆర్టీసీ అధికారులు ఆదాయమే ధ్యేయంగా ఆర్టీసీ బస్టాండ్ నిర్మించినప్పటి నుండి డీజిల్ పెరిగింది, ఆర్టీసీ నష్టాల్లో ఉందని ఎన్నోమార్లు బస్ ఛార్జీలు పెంచారు. అలాగే మరుగుదొడ్ల టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లతో సంవత్సరానికి ఒకసారి డబ్బులు దండుకుంటున్నారు. కానీ ప్రయాణికులకు కనీస మౌలిక వసతులు కల్పనలో విఫలమయ్యారన్నారు. పరిసరాల పరిశుభ్రతలో తాడిపత్రి మున్సిపాలిటీ దేశంలోనే నెంబర్ వన్ గా పేరు ప్రతిష్టలు ఉన్న మున్సిపాలిటీ కావడం తాడిపత్రి ప్రజలు గర్వించదగ్గ విషయం అన్నారు. అలాంటిది తాడిపత్రి మున్సిపాలిటీలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ తోలసి కోటలో గంజాయి మొక్కలా ఉందన్నారు. ఆర్టీసీ బస్టాండ్ చుట్టూ ఉన్న తాడిపత్రి పట్టణ ప్రాంతమంతా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశుభ్రతకు నిలయంగా ఉందని కొనియాడారు. కానీ ఆర్టీసీ బస్టాండ్లో మాత్రం అపరిశుభ్రతకు నిలయముగా ఉండడం తాడిపత్రి ప్రయాణికుల దౌర్భాగ్యమని అన్నారు. ఏదేమనప్పటికీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సారు, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సారు ఆర్టీసీ బస్టాండ్ను సందర్శించి ఆర్టీసీ బస్టాండ్ తాడిపత్రి మున్సిపాలిటీలో ఉన్న విధంగా పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు.

# రథసప్తమి మహోత్సవ వేడుకలకు తరలిరండి

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈనెల నాలుగవ తేదీ మంగళవారం రథసప్తమి మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అర్చకు కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రథోత్సవ మహోత్సవ వేడుకల్లో స్వామివారు సూర్యప్రభ, శేష, గరుడ, హనుమత్, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్ర ప్రభాహనాలలో ప్రత్యేక పూజలు తో అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ ను వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ పూజలను నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్య అతిథులుగా ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తోపాటు పలువురు దాతలు కూడా రావడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథులతో పాటు వాహనాలకు ఉభయ దాతలుగా వ్యవహరించిన వారికి ప్రత్యేక పూజలతో పాటు సన్మాన కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. అనంతరం వివిధ వాహనాలలో స్వామివారిని పట్టణపుర వీధులలో ఊరేగించడం జరుగుతుందని తెలిపారు.కావున ఈ రథసప్తమి వేడుకలకు పట్టణ ప్రజలతో పాటు భక్తాదులు, దాతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## వేయిగొంతులు-లక్ష డప్పులు కార్యక్రమం విజయవంతం చెయ్యాలి

**విశాలాంధ్ర-పెనుకొండ:** ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహం ఎదుట లక్ష డప్పులు వెయ్యిగొత్తుల ప్రచార కార్యక్రమం ఫిబ్రవరి 7 హైదరాబాదులో జరగనున్న మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ నిర్వహించబడునని చలో హైదరాబాద్ నేపథ్యంలో ఆదివారం బిజెపి సభ్యత్వ నమోదు బాధ్యుడు డాక్టర్ గోపీనాథ్, మరియు మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు శివన్న, పోతులయ్య ఆధ్వర్యంలో లక్షలాది డప్పుల వేలాది గొంతుల భారీ ప్రదర్శనకు గ్రామానికి రెండు బస్సులు ఇంటికొక డప్పు సంకన వేసుకొని బయలుదేరాలని పిలుపు నిచ్చారు.లక్ష డప్పుల కార్యక్రమం ద్వారా మాదిగల సత్తా యావత్ ప్రపంచానికి తెలియజే యాలని సందర్భంగా పిలుపుని చ్చారు.ఈ గోడపత్రిక విడుదల కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ శివన్న , గోవిందరాజులు,సీనియర్ నాయుకులు పోతు లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దన్న,శేఖర,లక్ష్మీనారాయణ,రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమానికి తరలిరండి

**విశాలాంధ్ర-శింగనమల:** శింగనమల మండల కేంద్రానికి సిక్స్ వే నుండి హైవే రోడ్డు మరియు బస్ స్టాప్ కొరకు సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర ప్రఖ్యాత ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఈ నిరసన కార్యక్రమానికి శింగనమల మండల మేధావులు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆటో యూనియన్, హమాలి యూనియన్, రైతులు, సమాజానికే పని చేస్తున్నటువంటి పత్రికా విలేకరులకు మరియు మండల ప్రజలు సోమవారం ఉదయం 10 గంటలకు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమానికి కదలివచ్చి, ఉద్యమాన్ని ఉధృతం చేసి, మన అన్యాయమైన సమస్యను పరిష్కరించేంత వరకు పోరాటానికి సన్నద్ధం కావాలని ,ఉద్యమ కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చారు.

## క్రమశిక్షణకు పెట్టింది పేరు ఎన్‌సీసీ

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎన్‌సీసీ ప్రోగ్రాం నడుస్తున్నది ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులను క్రమశిక్షణతో మంచి దేశ పౌరులు శిక్షణతో కూడిన అభ్యసన ప్రక్రియ నిర్వహించబడుతుంది విద్యార్థులకు మార్చ్ ఫాస్ట్, సెల్యూట్, ఫైరింగ్, రన్నింగ్ రేస్, ఇలాంటి వాటి మీద శిక్షణ ఇస్తారు, ఈ శిక్షణ వలన ఉద్యోగాలలో రిజర్వేషన్, పై చదువులు చదువుకోవడానికి రిజర్వేషన్, మరియు ప్రత్యేకించి పోలీస్ శాఖలో ఉద్యోగం చేయడానికి రిజర్వేషన్, మరియు దేశ రక్షణలో మిలిటరీలో పని చేయడానికి, రిజర్వేషన్ కలిగి ఉంటాయి అబ్బాయిలు ఎంతోమంది ఉత్సాహంతో ఎన్సిసి తీసుకొని, అభ్యసన ప్రక్రియ చేస్తూ ఉంటారు పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గ్రూప్ నెంబర్ 454 రిజిస్టర్ అయ్యి ఉంది, దీని ద్వారా ఏ గ్రేడ్ సర్టిఫికెట్ లభిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని శిక్షకుడు వెంకట శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులలో క్రమశిక్షణ, మంచి అలవాట్లు, దేశభక్తి భావము సమయస్ఫూర్తి కలిగి ఉంటాయని వెంకట శ్రీనివాసులు తెలిపారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి

**విశాలాంధ్ర-గోరంట్ల:** గోరంట్ల మండలం లోని మల్లాపల్లి పంచాయతీ బుగానిపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బలిజ నాగరాజు కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో మాలగుండ్ల తో పెనుకొండ నగర చైర్మన్ ఉమర్ ఫరూక్ ఖాన్, ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి, ప్రమీల మూర్తి, పాటు పాటూరి శంకర్ రెడ్డి, బుల్లెట్ బాబు, లక్ష్మారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**విశాలాంధ్ర-యాడికి:** 1981-1982 విద్యా సంవత్సరంలోని పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమేళనాన్ని ఆదివారం యాడికి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూలులో నిర్వహించారు. అప్పుడు పదవ తరగతి చదువుకున్న విద్యార్థులందరూ కలిసి తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఇప్పటి హెచ్ ఎం నగన్నాను ఘనంగా సత్కరించారు. వివిధ రాష్ట్రంలో, ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా తమ తమ జ్ఞాపకాలను, ప్రస్తుతం చేస్తున్న విధులు వివరాలు ఒకరినొకరు అడిగి తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ రామ్మోహన్ , గంగాధర్ , శశిధర్, విజయ భాస్కర్, నరసింహమూర్తి, భోగేశ్వర్ రెడ్డి, వనజ, నారమ్మ, లక్ష్మి, రాజేశ్వరి, స్వర్ణ మంజుల,తదితరులు పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు స్నేహితులతో కలిసి పరిచయాలు, జ్ఞాపకాలతో ఆనందమైయంగా గడిపారు.